ICAR

# కృషి KRISHI

DDS

A magazine for Sustainable Agriculture

సంపుటి -3 | పత్రిక | సంచిక - 7

VOLUME -3 | MAGAZINE | ISSUE - 7









# బిటి పత్తి

మే 2005 - ఆగస్టు 2005

May 2005 - August 2005

Published by

**DDS - Krishi Vigyan Kendra**

P.B. No. : 214, Zaheerabad - 502 220

Medak Dist., Andhra Pradesh, India



# కొర్రలు

| | | |
|---|---|---|
| పంటరకం | : | **కొర్రలు** |
| పంట కాలం | : | మూడు నెలలు |
| పండె భూములు | : | నల్ల భూములు, ఎర్రభూములు |
| పదను / వర్షం అవసరం | : | మంచి వానకావాలి. ముఖ్యంగా పొట్టకొచ్చినప్పుడు, విత్తులయ్యెటప్పుడు. |
| ఎకరానికి దిగుబడి | : | తొమ్మిది క్వింటాలు |
| మేత వస్తదా | : | 800-1000 కట్టల మేత వస్తది |
| భూమికి బలం ఇస్తదా | : | ఇస్తది |
| పత్యం పంటనా | : | అవును |
| పురుగు/రోగం కి తట్టుకుంటదా | : | ఒక్క పచ్చి పురుగు తప్ప ఏ పురుగుకాని రోగం కాని తలుగది |
| పండుగలకు పబ్బాలకు వస్తదా | : | వస్తది. |
| విత్తనం నిల్వ | : | విత్తనంకు పురుగు లేదా రోగం నుండి అస్సలు తిప్పలుండది. |
| వేరే ప్రత్యేకతలు | : | ఆకలికి వస్తది. పెసరి మరియు మినుములతో కలిపి దాస్తే వాటి విత్తనాలు పాడుకావు. కొట్టాలు మరియు ఇండ్లు కప్పనీకె మంచిగా పనిచేస్తది. దసరా గట్లకు కూసుంటె కొర్ర బువ్వ నైవేద్యం తప్పకుండ కావాలి. నాగుల పంచమికి నాగులకు కొర్ర బువ్వ నైవేద్యం మాత్రం ఎక్కుతది. పెద్దలమాసకు, మొదలు ఇదే పంట కోతకు వస్తది కాబట్టి పెద్దలకు నైద్యముగా పెడతారు. కొర్ర అట్కులు చాలా రుచిగా ఉంటాయి. |

## NUTRIENT COMPARISON: KORRA & RICE

### పోషక విలువల పోలిక : కొర్రలు - వరి



# విషయ సూచిక


| | | |
|---|---|---|
| బిటి పత్తి | - | 3 |
| మామిడిలో ప్రూనింగ్ (కొమ్మల కత్తిరింపు) | - | 6 |
| ఆలుగడ్డ రైతుల వ్యధ | - | 8 |
| సాంప్రదాయ పశువైద్యం | - | 9 |
| గత త్రైమాసికంలో జరిగిన కార్యక్రమ వివరాలు: | - | 10 |
| ఆకుకూరల పరిచయం | - | 15 |


# బిటి పత్తి

మన దేశంలో పత్తి ప్రధాన వాణిజ్య పంట. తెల్ల బంగారంగా పేరు గాంచిన ఈ పంట యాజమాన్యంలో రైతులు బయట వ్యక్తుల లేదా సంస్థలపై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆధారపడవలసిందే. దీనికి ముఖ్యమైనది విత్తనం. ఈ రోజుల్లో 100 హైబ్రిడ్స్‌కు పైగా పత్తి విత్తనాలు ఉన్నాయి. సాధారణ రకాలు మచ్చుకైనా కనిపించవు. రైతు విత్తనం, ఎరువులు, పురుగుల మందుల కోసం బయట వారిపై పూర్తిగా ఆధారపడవల్సిందే. అంతే కాకుండా విచక్షణా రహితంగా పురుగు మందులు కొట్టినా పురుగులు తగ్గక పోవడం, దిగుబడి పెరగకపోవడం వల్ల రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఇటువంటి సమయంలో భారత ప్రభుత్వం బిటి హైబ్రిడ్ పత్తి వాణిజ్యపరమైన విడుదలకు అనుమతివ్వడంతో కొత్త అధ్యయనం ప్రారంభమైంది.



జాల్నా కేంద్రంగా గల భారతీయ విత్తన కంపెనీ మహికో, బహుళజాతి విత్తన, వ్యవసాయ రసాయనాల కంపనీ మాన్‌శాంటోలు సంయుక్తంగా 'బోల్‌గార్డ్' గా పిలవబడే బిటి పత్తిని మార్కెట్ లోకి 2002వ సంవత్సరంలో విడుదల చేయడం జరిగింది. భారత దేశంలో తొలి జన్యుమార్పిడి పంటగా బిటి పత్తి వాణిజ్యపరంగా సాగుకు అనుమతి లభించింది. పత్తి సాగులో మూడవ స్థానంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పత్తి పంటపై పురుగు మందుల వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది.

బిటి పత్తి రైతులకు, పర్యావరణానికి ఎంతో ఉపయోగకారి అని పెద్ద సైంటిఫిక్ లాబీ మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నంలో ఉంది. పాలక వర్గాలు, రాజకీయ నాయకులు కూడా బిటి పత్తిని ప్రశంసిస్తున్నాయి. మీడియాలో కూడా బిటి పత్తికి విస్తృత ప్రచారం లభిస్తోంది. అలాగే వాణిజ్య ప్రకటనల ద్వారా కూడా చాలా ఎక్కువ ఖర్చు చేయడం జరుగుతోంది.

**బి.టి. అంటే ఏమిటి?**

బిటి అంటే "బాసిల్లస్ తురింజియన్‌సిస్" అనే



ఇచ్చింది. కాని రైతులకు రెఫ్యూజీ పంటపై సరియైన అవగాహన కల్పించ లేకపోయింది. వలసవచ్చే రెక్కల పురుగులు, గొంగళి పురుగులకు అడ్డు గోడగా లేదా ఎరపంటగా వుంటుందని లేక ఇతర మొక్కల రకాలకు పుప్పొడి బదిలీ కాకుండా నిరోధించేందుకు అని రైతులు భావిస్తున్నారు. శాస్త్రీయ పరంగా కాయ తొలిచే పురుగులకు అతిధేయిగా రిఫ్యూజీ వ్యవహరిస్తుందని తెలుపుతున్నారు. తద్వారా అవి నిరోధక శక్తి వున్న పురుగులతో సంభోగించి నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు వ్యవధి వుంటుందని చెబుతున్నారు. రైతు పొలాలలో రిఫ్యూజీ మొక్కలను వేసారా లేదా లని పర్యవేక్షించే సరైన యంత్రాంగమేది లేదు.

బ్యాక్టీరియా పేరు. ఎంతోకాలంగా రైతులు ఈ బ్యాక్టీరియా మందును కాయతొలిచే పురుగుల నుంచి పంటను కాపాడుకోడానికి వాడేవారు. డెల్టా ఎండోటాక్సిన్ అనే విష పదార్ధాన్ని ఉత్పత్తి చేసేందుకు బాసిల్లస్ తురింజియన్‌సిస్ అనే మట్టిలో బ్యాక్టీరియా నుండి జన్యువులను చేర్చడం ద్వారా ఈ పత్తి విత్తనాలను మాన్‌శాంటో జెనిటిక్ ఇంజనీరింగ్ ప్రక్రియ ద్వారా తయారు చేసింది. ఈ విత్తనాలను 1990లో "బోల్‌గార్డ్" పేరుతో అమెరికాలో "ఇన్‌గార్డ్" పేరుతో ఆస్ట్రేలియాలో గతంలో వాణిజ్యపరంగా విడుదల చేశారు. 2002లో బిటి హైబ్రిడ్ పత్తి రకాలైన MECH 12, MECH-162, MECH - 184 లను మహికో–మాన్‌శాంటో ప్రవేశపెట్టింది.



## రెఫ్యూజీ పంట (ఫైర్ పంట)

ఈ బిటి పత్తితోపాటు నాన్ బిటి పత్తి విత్తనాలను పొలం సరిహద్దులలో 3–5 వరుసల్లో వేయాలని రైతులకు సూచనలు



బిటి పత్తి ప్రచారంలో చాలా పెద్ద పెద్ద వాగ్దానాలను నిరంతరాయంగా పరిశ్రమ చేస్తూ వచ్చింది. అందులో ముఖ్యమైనవి. (1) బిటి పత్తి సాగులో పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది. (2) సాగు వ్యయం బాగా తగ్గుతుంది. (3) రైతులకు దిగుబడి పెరిగి లాభాలు పెరుగుతాయి.

పైన చెప్పిన మూడు వాగ్దానాలు కూడ అవాస్తవాలని అని ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య పరిరక్షణ సమాఖ్య మరియు డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డి.డి.ఎస్) చేపట్టిన మూడు సంవత్సరాల అధ్యయనంలో తేలిపోయాయి. ఈ సంస్థలు బిటి, నాన్‌బిటి పత్తి రకాలకు సంబంధించిన వాస్తవాలను స్పష్టంగా అర్థం చేసుకొని శాస్త్రీయ పరంగ అధ్యయనం చేసి ఫలితాలను వెల్లడించింది.



బిటి పత్తి వలన చిన్న రైతులకు సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని మాన్‌శాంటో ప్రచారం చేసింది కాని చిన్న రైతులకు ఆశించిన దిగుబడి అందివ్వడంలో పూర్తిగా విఫలమయింది. మహికో - మాన్‌శాంటో విత్తనాలను ప్రవేశపెట్టిన సంవత్సరం (2002) వేసుకున్న రైతులు దాదాపు 600 శాతం నష్టాలను చవిచూసారు. ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య పరిరక్షణా సమాఖ్య మూడు సంవత్సరాల అధ్యయనం ఫలితాలను పరిశీలిస్తే మహికో మాన్‌శాంటో బిటి పత్తి నాన్ బిటి పత్తితో పోలిస్తే పురుగు మందుల వాడకంలో పెద్ద తేడా లేదు. (7% తక్కువ మాత్రమే) అంతే కాకుండా బిటి హైబ్రిడ్ విత్తిన వారికి పంట ఖర్చు ఎక్కువ అయింది (12% ఎక్కువ). బిటి విత్తనాలకు ఇతర హైబ్రిడ్స్ కంటే మూడు రెట్లు అదనంగా ఖర్చు పెట్టవలసి వచ్చింది. దిగుబడిని చూస్తే బిటి కంటే నాన్ బిటికి 8.3 శాతం



ఎక్కువ. ఈ విధంగా ఖర్చు పెట్టిన రైతులు బిటి పంటకు నీటి సౌకర్యం, ఎరువులు సమయానుకూలంగా చల్లి అనేక జాగ్రత్తలు తీసుకున్నా మూడేళ్ళలోను బోల్‌గార్డ్ పూర్తిగా విఫలమైంది.

ఈ బిటి పత్తితో దుష్ఫలితాలు చాలా ఉన్నాయని ఎందరో శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. విషపదార్థాన్ని మొక్కలో నే చేర్చడం ద్వారా కాయతొలిచే పురుగులు నిరోధక శక్తిని పెంపొందించుకుంటాయని అంటున్నారు. ఇదే జరిగితే మరింత శక్తివంతమైన రసాయన మందులను కనిపెట్టవల్సి వుంటుంది. ఇలా జరుగుతూ పోతే దాని దుష్ఫలితాలు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ఇది జీవవైవిధ్యానికి ప్రమాదమని పలువురు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా బిటి విత్తనాల నుండి తీసిన నూనె



ఆహార చక్రంలో ప్రవేశిస్తే గుర్తు తెలియని వ్యాధులకు దారితీయగలన్న భయాన్ని వివిధ పరిశోధక బృందాలు వ్యక్తం చేస్తున్నాయి. దానికి తోడు పశుగ్రాసంగా ఈ బిటి పత్తి చెక్కను వాడడంతో జెన్యూ కాలుష్యం ఆహార చక్రంలో ప్రవేశించే అవకాశం ఉంది.

పై విషయాలను గుర్తించిన భారత ప్రభుత్వం మహికో మాన్‌శాంటో బిటి పత్తిని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే నిషేధిస్తూ అదే సమయంలో మరో మూడు బిటి పత్తి హైబ్రిడ్స్‌కు అనుమతి ఇచ్చింది. గత అనుభవాల దృష్ట్యా, పైన చెప్పిన దుష్ఫలితాల దృష్ట్యా మహికో మాన్‌శాంటో బిటి విత్తనాలనే కాకుండా అన్ని కంపెనీ విత్తనాలను మరియు జన్యుమార్పిడి పంటలను ప్రభుత్వం నిషేధించి రైతులను కాపాడాలని కోరుతున్నాము.

# మామిడిలో ప్రూనింగ్ (కొమ్మల కత్తిరింపు)

మామిడి చెట్లు కాత ఒక సంవత్సరము బాగా వస్తుంది. రెండవ సంవత్సరము తగ్గుతుంది. దీని వలన మామిడి చెట్ల రైతులకు ఎంతో నిరుత్సాహం మరియు నష్టం కలుగుతుంది. ఈ అవలక్షణాన్ని పోగొట్టి కాపు ప్రతి సంవత్సరం మంచిగా రావడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కొమ్మలను, ఆకులను కత్తిరించడం వలన పూత కాత పెరుగుతుంది.

క్రమంగా కొమ్మలను కత్తిరించడం, ఎండిన కొమ్మలను తొలగించడం తప్పనిసరి. ముదురు కొమ్మలను, అవసరమైన కొమ్మలను జాగ్రత్తగా తొలగించాలి. ఈ కొమ్మలను కొట్టివేయునప్పుడు, మొక్కకు, ఆరోగ్యకరమైన ఇతర కొమ్మలకు హాని కలుగకుండా జాగ్రత్త వహించాలి.

పనికి రాని కొమ్మలను కొట్టివేయడం వలన చెట్టు మొత్తానికి వెలుతురు, గాలి బాగా అందుతాయి. అందువలన కొన్ని తెగుళ్ళు రావు. ఎండిన కట్టెలు, కొమ్మలు, ఆకులు మామిడి తోటలో పొగపెట్టడానికి వాడవచ్చును. పొగవలన కార్బన్ డై ఆక్సైడ్ చెట్టుకు అధికంగా అందుతుంది. అందువలన కిరణ జన్య సంయోగక్రియ త్వరితంగా జరిగి మొక్కకు ఆహారం పుష్కలంగా లభిస్తుంది. అంతేకాక పొగ, హానికరమైన కీటకాలు చెట్టును వదలి పోయేలా చేస్తుంది.

మన ప్రాంతంలో మామిడి చెట్ల కత్తిరింపుకు అనువైన సమయం ఆగస్టు నెల రెండవ వారం నుండి సెప్టెంబరు నెల మూడవ వారం వరకు. కత్తిరింపు చేసిన తరువాత చెట్లకు మంచి పోషకాలు ఇవ్వాలి. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ధారాళంగా పెంట ఎరువు, జెర్రెల (వర్మికంపోస్ట్) ఎరువు, వేప పిండి, బూడిద మొదలగునవి వేయాలి. చెట్టు వయస్సును బట్టి, నేల స్వాభావాన్ని బట్టి మోతాదు నిర్ణయించవలసి వుండును. మనం వాడేవన్ని సేంద్రియ ఎరువులు కనుక మోతాదుతో ఎటువంటి నష్టము జరగదు.

కత్తిరించిన కొమ్మలకు వేప పిండితో ముద్ద తయారు చేసుకొని పూయాలి. చెట్టు మీద, వర్మివాష్ లేదా ఆవు మూత్రం చల్లడం ద్వారా తెగుళ్ళను నివారించి మొక్క ఎదుగుదలకు సహకరిస్తుంది. ఈ పద్ధతుల ద్వారా ప్రతీ కొమ్మ ఏపుగా పెరుగుతుంది. ప్రతినెలకు ఒక్కసారి తప్పక వర్మివాష్ లేదా ఆవు మూత్రం తప్పక చల్లాలి. అందువలన పూత పిందె రాలదు. కాయలు నిలబడి మంచిగా ఎదుగుతాయి.

## వర్మివాష్ యూనిట్




వర్మివాష్ అనగా జర్రల ద్వారా ప్రవహించే నీటిని, సేకరించి ఎరువుగా వాడుకోడానికి అనువైన ద్రావణము. ఇది చాలా మంచి సూక్ష్మపోషక విలువలు కలిగిన ద్రావణము

# ఆలుగడ్డ రైతుల వ్యథ

జహీరాబాదు ప్రాంతంలో చాలామంది రైతులు "ఆలుగడ్డ" పండించి నష్టపోయారు. నష్టం చాలా భారీగా వున్నందు వలన కొంతమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆలుగడ్డ పంట వలన నష్టపోయిన మేతరి కేశన్న, (ఈదులపల్లి గ్రామం, రఘరావంగం మండలం) అనుభవాన్ని మీ ముందు వుంచుతున్నాము.

**2 ఎకరాలు ఆలుగడ్డ పెట్టినాను. ఖర్చు వివరాలు:**

| | |
|---|---|
| దుక్కి | రూ॥ 2,000/- |
| ఆలుగడ్డ విత్తనం 10 క్వింటాళ్ళు | రూ॥ 20,000/- |
| అడుగు మందులు | రూ॥ 7,000/- |
| కలుపు కూళ్ళు | రూ॥ 1,000/- |
| ఆలుగడ్డ ఏరనికి | రూ॥ 1,500/- |
| సంచుల కిరాయి | రూ॥ 1,000/- |
| కమీషన్ (100 రూ॥కి 6 రూ॥) | రూ॥ 1260/- |
| లారి కిరాయి | రూ॥ 2,000/- |
| మొత్తం ఖర్చులు | రూ॥ 35,870/- |
| పంట 70 క్వింటాళ్ళు రూ. 300/- | రూ॥ 21,000 |
| నష్టం | 14,870 రూ. |

**కారణాలు :**

1. విత్తనం అప్పు తెచ్చినందుకు 1000 రూ.
   నగదు అయితే 600 రూ॥
2. విత్తనం బరువు 100 కెజి అంటారు.
   నిజానికి 65-70 కెజి మాత్రమే వుంటాయి.
   నష్టం : 35-30 కెజి.
   300 కెజి : 3,000 రూ॥

**3. పంట దిగుబడి : 100 క్వింటాలుండాలి**

| | |
|---|---|
| వచ్చింది | : 70 క్వింటాళ్ళు |
| నష్టం | : 30 క్వింటాళ్ళు |
| | : 9,000 రూ॥ |

కరెంట్ వుండదు. నీళ్ళు కూడా తగ్గినాయి

**4. మార్కెట్ ధర : 300 రూ॥**

ఆశించిన ధర : 400 రూ॥

నాకు తెలిసినంతలో ఆలుగడ్డ పంట పండించ రాదు. ఎందుకంటే అన్ని "మంది" చేతిలోనే వుంటాయి. విత్తనం ధర, పంట ధర, కమీషన్ లాగోడి ఖర్చు అంత "మంది" చెప్పినట్లు చేయాలి. నా నిర్ణయం ఏది లేదు.

ఆలుగడ్డ జాగాలో శనగలు లేదా సత్యం పంటలు అన్నీ కలిపి పెట్టాలని నా ఆలోచన. నాలాగా ఆలుగడ్డ వేసి నష్టాల్లో పడకుండా మీరు జాగ్రత్త పడతారని నా మనవి.

ఈఅనుభవాన్ని రాకార్డు చేసినవారు శ్రీ మోజెస్, ఎన్.పి.ఎయ్. ఫీల్డ్ అసిస్టంట్, డి.డి.యస్. కె.వి.కె.

# సాంప్రదాయ పశువైద్యం

## మూత్రం పోయడం (పోవటం) కష్టమైతే

**కారణాలు :-**

- రాళ్ళుంటే (యురినరి కెనాల్‌లో)
- మూత్రపిండ రోగాలుంటే (కిడ్నీ)

**వ్యాధి లక్షణాలు :-**

- పశువు మూలుగి కుంగుతుంది.
- చర్మం పెళుసు (గరుకు) గా అవుతుంది.
- నెమరు వేయదు.
- నిలకడగా వుండదు.
- జ్వరం వుంటుంది.

**వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు :-**

- త్రాగే నీరు ఎక్కువ ఇవ్వాలి.

**చికిత్స:-**

1. మేక మేయాని ఆకు కషాయం తాపాలి.
2. నేవత్, తమలపాకు, నల్లెడు ఆకులు మూడు కలిపి నూరి పశువుకు తినిపించాలి.

## విషం ఎక్కితే

**కారణాలు :-**

1. విషం మొక్కలు తింటే
2. పురుగుల మందు కొట్టిన మేత మేస్తే
3. పురుగుల మందులు, పెయింట్లు, నాకితే, త్రాగితే

**లక్షణాలు :-**

- కడుపు ఉబ్బుతాది,
- కడుపు నొప్పి,
- కడుపును కాళ్ళతో తన్నుతాది,
- పారుడు బెడతాది (ఆరనినిక్ విషయం ఎక్కితే)
- పెండ వేయదు. (మలబద్దకము) (లెడ్) సిసిం విషమైతే)
- వణుకుతుంటుంది.
- జొల్లు కారుతాది.

**వ్యాధి రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు :-**

1. పురుగు మందులు, కొట్టం దగ్గర వుంచరాదు.
2. పురుగు మందులు చల్లిన చేలల్లో పశువులు మేయకుండా చూడాలి.

**చికిత్స :**

- పశువులు చూసేటోళ్ళకు చూపాలి.
- ఒక లీటరు పాలు తాపాలి.
- కొబ్బరి నీళ్ళు కూడా తాపాలి.

# గత త్రైమాసికంలో జరిగిన కార్యక్రమ వివరాలు:

**మేనెల :**

**మే నెల 9,11**

తేదిల్లో మహిళలకు స్థానికంగా దొరికే ఆకు కూరలు, తిండి గింజలు, పండ్లు మొదలగు వాటి ప్రాముఖ్యాన్ని, పోషక విలువలను తెలిపే పరస్పరం నేర్చుకునే శిక్షణా కార్యక్రమం జరిగింది.

**మే నెల 20, 21 :**

మేనెల 20, 21 తేదీల్లో వరంగల్ జిల్లా నుండి 18 మంది "వెలుగు" కమ్యూనిటి కోఆర్డినేటర్‌లు కె.వి.కెలో వర్మికంపోస్ట్ తయారి, వేప ఉత్పత్తుల తయారి, వినియోగంపై 2 రోజుల పాటు శిక్షణ తీసుకున్నారు. వీరు రైతుల అనుభవాలను తెలుసుకున్నారు.

**మే నెల 21:**

DST-Bio Farming Project లో భాగస్వామ్యులైన రైతులకు ఎండాకాలంలో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. వేప గింజలు ఏరడం, నిల్వ మొదలగు అంశాలు వివరించడం జరిగింది.

**మే నెల 30, 31**

Out Reach సంస్థ సౌజన్యంతో 18 మంది రైతులకు dry land horticulture మరియు Agro Forestry సంబంధిత శిక్షణా ఇవ్వడం జరిగింది.

మేనెల్లో జహీరాబాదు మునిసిపాలిటి సిబ్బంది కి (ముగ్గురు) నగరంలోని చెత్త నుండి వర్మికంపోస్ట్‌కు తయారు చేయడంపై అవగాహన మరియు శిక్షణ నియ్యడం జరిగింది.

**జూన్ నెల :**

**జూన్ 4-6 :**

కౌడిపల్లి మండలం, తునికి గ్రామంలో జరిగిన 'రైతు సదస్సులో కె.వి.కె పాల్గొనడం జరిగింది. డి.డి.యస్. సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అనేక పనులపై 3 స్టాల్స్ పెట్టడం జరిగింది. ముఖ్యంగా మందు లేని వ్యవసాయం, వాటర్‌షెడ్, వేప ఉత్పత్తులు, స్థానిక, సాంప్రదాయక విత్తనాల ప్రదర్శన మొదలగు అంశాలు ప్రాముఖ్యంగా కనిపించాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ రాజశేఖర రెడ్డి ఇతర అధికారులు మరియు దాదాపు 8,000 మంది రైతులు ప్రదర్శనలను తిలకించారు. కె.వి.కె. వివిధ రకాల పుస్తకాలను, పత్రికలను రైతులకు అందించింది.

**జూన్ 10-15 :**

ఎఫ్.ఎల్.డి రైతులకు వివిధ అంశాలపై అవగాహన మరియు శిక్షణ నిర్వహించడం జరిగింది.

**జూన్ 20**

Horticulture Dept., సహకారంతో ఒక్కరోజు వర్మికంపోస్ట్ తయారి, వినియోగం పై శిక్షణ ఇవ్వడం జరిగింది.

జూన్ నెలలో డి.డి.యస్. కమ్యూనిటి రేడియో స్టేషన్‌లో "పశువుల ఆరోగ్యం" మరియు "అడవి పండ్లు" అను 2 అంశాలపై చర్చ రికార్డింగ్ జరిగింది. చర్చలను కె.వి.కె. శాస్త్రవేత్తలు నడిపించారు.

**జూలై నెల :**

డి.డి.యస్ సంస్థ, సహకారంలో ఆహార పోషణ సలహా కేంద్రంను కెఫే ఎథ్నిక్ లో జూలై నెల 1 తేదిన డా॥ రాజ్యలక్ష్మి (Head - Foods & Nutrition Dept., ANGRAU) గారు

ప్రారంభించినారు. స్థానిక ప్రజలకు అవగాహన మరియు సలహాల కేంద్రంగా ఉచిత సేవలు అందించడానికి ఈ కేంద్రం పనిచేస్తుంది.

**జూలై 7 :**

అడవి పండ్ల విలువలను తెలిసి కొనుటకు రైతులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అడవి పండ్లు కొరకు కాలం, వాటి ఔషద విలువలు మొదలగు అంశాలను తెలుసుకోడం జరిగింది.

**జూలై 15 & 19 :**

శాశ్వత వ్యవసాయ పద్ధతులు, ఆహార భద్రత, మొదలగు కార్యక్రమాలను గూర్చి తెలుసుకొనుటకు NIRD నుండి మరియు "ANGRAU" నుండి శాస్త్రవేత్తలు డి.డి.యస్ - కె.వి.కె.ను సందర్శించారు.

**జూలై 25 :**

డి.డి.యస్ - కె.వి.కె. శాస్త్రీయ సలహా సంఘ సమావేశం జరిగింది. కార్యక్రమానికి శ్రీ పి.వి. సతీష్‌గారు అధ్యక్షత వహించారు. జోనల్ కోఆర్డినేషన్ యూనిట్ నుండి శ్రీ మహదేవ రెడ్డిగారు పాల్గొన్నారు. వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ మొదలగు వివిధ శాఖల నుండి అధికారులు పాల్గొన్నారు. కె.వి.కె. దత్తత గ్రామాల నుండి మహిళా రైతులు, యువత మరియు రైతులు పాల్గొన్నారు.

**జూలై 28 & 30 :**

F.T.C. సంగారెడ్డి వారి సహకారంతో రైతు మహిళలకు సమీకృత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జూలై 28 నాడు మాసాన్ పల్లిలోను జూలై 30 నాడు ములుగులోను శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినాము.

**ఆగస్టు 24 :**

మందులేని వ్యవసాయము చేసే రైతుల మీటింగ్ జరిగింది, 250 మంది రైతులు పాల్గొని మందులేని వ్యవసాయ పద్ధతులను పాటిస్తామని తీర్మానించి కె.వి.కె ద్వారా శిక్షణా సహకారాన్ని కోరారు.

డాట్ సెంటర్, మరియు ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము వారు నిర్వహించిన సదస్సులో కె.వి.కె. శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రాంత రైతులకు శుభవార్త

## డి.డి.యస్. - కె.వి.కె. నందు

## మట్టినమూన పరిక్ష కేంద్రం

## SOIL, WATER, PLANT, TESTING LAB

## ప్రారంభించడమైనది

**మా సేవలు వినియోగించుకోగలరని**

**మీఅందరికి ఇదే మా ఆహ్వానం**



# FOOD CATEGORY: LEAFY VEGETAGLES

**LOCAL NAME** : Uthareni

**SCIENTIFIC NAME** : Achyranthes aspera

**PARTS USED** : Leaf

**PREPARATION** : Curry with Pulses, other greens.

Nutritive Value for 100 gms of Edible Portion

| | |
|---|---|
| Protein | 3.3 g |
| Fat | 0.3 g |
| Minerals | 3.5 g |
| Fiber | 3.3 g |
| Carbohydrate | 8.3 g |
| Energy | 49 Kcal |
| Calcium | 417 mg |
| Phosphorous | 68 mg |
| Iron | 12.5 mg |
| Beta Carotene | 6022µg |
| Vitamin-C | 31.15mg |

ఉత్తరేణి : వేరు, ఆకులు, ఔషధ విలువలు కలిగి వున్నాయి.

1) దమ్ము, దగ్గు, పడిశం కు వేర్లపొడిని నీటితో కషాయం చేసి ప్రొద్దున్న తీసుకోవాలి. చిటికెడు పొడి ఒక గ్లాసునీటికి వాడాలి.

2) అజీర్తి, ఆకలి లేకపోవడం మొదలగు లక్షణాలకు చెట్టు మొత్తాన్ని నీడలో ఆరబెట్టి పొడిచేసుకొని, మిరియాల పొడితో సమానంగా కలిపి చిటికెడు భోజనానికి ముందు తీసుకుంటే ఫలితం కనబడుతుంది.

3) మూత్రంలో మంట వున్న వారు చెట్టు పొడి, ఒక గ్లాసు నీటిలో చిటికెడు పొడి వేసి, కషాయం చేసుకొని రోజుకు 3 పూటలు తీసుకుంటే ఫలితం వుంటుంది. క్రమము తప్పకుండా 5–7 రోజులు వాడాలి.

4) పిప్పిపన్ను, పంటి నొప్పి వున్నవారు చెట్టు వేరుతో పండ్లు తోమితే నొప్పి తగ్గుతుంది.

# ఆహార పోషణ సలహా కేంద్రం



అందం, ఆరోగ్యం, చురుకుతనం అందరు కోరుకునే వరాలు. ఇవి మన సొంతం కావడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నిస్తారు. అందం,ఆరోగ్యం, చురుకుదనం అనేవి ముఖ్యంగా మన వ్యవహారిక అలవాట్లు మరియు మనం తీసుకునే తిండి మీద ఆధారపడి ఉంటుంది.

ప్రతి రోజు మనం తినే తిండిని కొద్దిగా మార్పు చేర్పులతో మన వ్యక్తిగత అవసరాలకు అనువైన సమతుల ఆహారంగా మార్చుకోవచ్చు.

నోరు పగలడం, చర్మంమీద మచ్చలు, కనుదృష్టిలోపం, రక్తహీనత మొదలగు అనేక సమస్యలకు ఆహారంద్వారా పరిష్కారాలు పొందగలము. గర్భిణీస్త్రీలు, చంటిపిల్లల తల్లులు, చిన్నపిల్లలు, ఎదిగేపిల్లలు, వృద్ధులు ప్రత్యేక సమతుల పోషకాహార అవసరాలను కలిగి ఉంటారు. చక్కెర వ్యాధి, అధిక రక్తపోటు (బి.పి), జీర్ణకోశవ్యాధులు, స్థూలకాయం వున్నవారు తగిన మార్పులతో సమతుల పోషకాహారం తీసుకోవడంద్వారా ఆరోగ్యంగా వుండగలుగుతారు.

శ్రేష్ఠమైన, సంపూర్ణమైన స్థానికంగా లభించే, సమతుల పోషకాహారము కొరకు ఆలోచించేవారికి అపూర్వ అవకాశం కల్పిస్తుంది మన పోషకాహార సలహా కేంద్రం.

**ఆహార పోషణ సలహా కేంద్రం** ఉచితంగా అందించే సేవలను స్వీకరించి మీ అందాన్ని, ఆరోగ్యాన్ని, చురుకుతనాన్ని పెంపొందించుకుంటారని మా అభిలాష.

---


**ఆహార పోషణ సలహా కేంద్రం**, **కెఫే ఎత్నిక్**,, అనురాగ్ థియేటర్ వెనుక, జహీరాబాద్
సెల్‌ఫోన్ : 9440081150, **designerfoods@hotmail.com**

ప్రతి శని,సోమవారము, ఉదయం : 10 గం॥ నుండి 12గం॥ వరకు సాయంత్రం :4 గం॥ నుండి 8గం॥ వరకు


Printed Matter Book Post

----------------------------------

----------------------------------

----------------------------------

----------------------------------


**ప్రచురణకు వ్యాసాలు, సలహాలు**

**పంపవలసిన చిరునామా....**

**డి.డి.యస్. - కృషి విజ్ఞాన కేంద్రం**

పోస్ట్ బాక్స్ నెం. 214,

జహీరాబాద్ - 502 220. మెదక్ జిల్లా

ఫోన్ : 08451 - 282809, 275150, 550003



**సంపాదకులు**

**శ్రీమతి బి. సలోమి ఏసుదాసు**

**శ్రీ విజయ్ కుమార్ కోరి**

**EDITORS**

**Smt. B. SALOMEYESUDAS**

**Sri VIJAY KUMAR KORI**